సాక్షి
విజయనగరం

శనివారం । 8 । ఏప్రిల్ । 2023



సాగు సంబరం
మొక్కజొన్నకు వాతావరణం అనుకూలించింది. రైతులకు సిరులు కురిపిస్తోంది. అప్పుడు పల్లపు భూముల్లోనూ పంటను సాగు చేస్తున్నారు. - 10లో



వ్యక్తిగత ఆరోగ్య డేటా కీలకం
ఆరోగ్య సంరక్షణ నిర్వహణను మెరుగుపరచడానికి వ్యక్తిగత ఆరోగ్య డేటా బేస్ నిర్వహణ కీలకంగా నిలుస్తోందని అంతర్జాతీయ శాస్త్రవేత్త డాక్టర్ విజయతివారీ అన్నారు. - 10లో



గాలివాన బీభత్సం
వంగర మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అర్ధరాత్రి గాలివానతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షం పడింది. - 10లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్	సహర్
శని (సా॥)	ఆది (ఉ॥)
6:16	4:22

ప్రతినోటా సంక్షేమ మాట

- మా మద్దతు జగనన్నకే..
- ఆయనతోనే మా భవిష్యత్
- జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైన 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం
- సంక్షేమ పాలనకు శతశాతం మార్కులు

నాలుగేళ్లుగా... జన్మభూమి కమిటీల పెత్తనం లేదు. అర్హత ఉన్నవారికి పథకాలు అందవన్న బెంగలేదు. ప్రతినెలా ఒకటోతేదీన ఇంటివద్దకే వచ్చి వలంటీర్లు పింఛన్ డబ్బులు అందిస్తున్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కలిగింది. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఊరు, వార్డులోనే అందుతున్నాయి. నాడు-నేడుతో ఊరిబడి తీరు మారింది. ధనవంతుల పిల్లలకే పరిమితమైన ఆంగ్ల చదువులు సర్కారుబడిలో నిరాటంకంగా సాగుతున్నాయి. పేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సాయం, దరఖాస్తుచేసిన రోజుల వ్యవధిలోనే రేషన్‌కార్డు, ఆర్‌బీకేలతో సాగుసేవలు, రాయితీపై విత్తనాలు, మద్దతు ధరకు పంట కొనుగోలు, సమగ్ర సర్వేతో శాశ్వత భూ హక్కులు.. ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ సేవలు.. ఇలా ఒకటేమిటి.. మేము వేసిన ఓటుతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయని, జగనన్నే మా భవిష్యత్ అంటూ జనం నినదిస్తున్నారు. విజయనగరం ఉమ్మడి జిల్లాలో శుక్రవారం ఇంటింటికీ వెళ్లిన ప్రజాప్రతినిధుల వద్ద సంక్షేమ పాలనకు శతశాతం మార్కులు వేశారు. 'మా నమ్మకం నువ్వే జగన్' నినాదాన్ని గట్టిగా వినిపించాలని పాలకులకు తెలియజేశారు.

– సాక్షిప్రతినిధి, విజయనగరం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

న్యూస్‌రీల్

కస్పా పాఠశాల విద్యార్థికి అరుదైన అవకాశం



మణికంఠ

విజయనగరం పూల్‌బాగ్: పట్టణంలోని కస్పా పాఠశాల విద్యార్థికి అరుదైన అవకాశం లభించింది. పదో తరగతి చదువుతున్న కొంతల మణికంఠ రెండేళ్ల కిందట టీసీఎస్ కంపెనీ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపాడు. ఈ మేరకు ఈనెల 17న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సంబంధిత అధికారుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సన్మానించనున్నట్టు హెచ్‌ఎం శంకరరావు శుక్రవారం తెలిపారు. మణికంఠ స్థానిక రాజ్యలక్ష్మి థియేటర్ సమీపంలో ఉన్న బీసీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి ఎం.యశోధనరావు, స్థానిక బీసీ హాస్టల్ సంక్షేమాధికారి డి. జానకిరావు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి రెండో విడత మూల్యాంకనం

రాజాం సిటీ: ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహిస్తున్న స్పాట్ వాల్యుయేషన్ రెండో విడత ఈ నెల 8 నుంచి ప్రారంభమవుతుందని ఆర్‌ఐఓ శివ్వాల తవిటినాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీ, జువాలజీ, కామర్స్ పేపర్లకు సంబంధించి మూల్యాంకనం జరగాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిలో కామర్స్ మూల్యాంకనాన్ని స్థలాభావం కారణంగా ఈ నెల 10కి వాయిదా వేస్తున్నామన్నారు. రాజాం నియోజకవర్గం నుంచి కామర్స్ మూల్యాంకనానికి హాజరుకానున్న సంబంధిత అధ్యాపకులు ఈ నెల 10న శ్రీకాకుళం బాయ్స్ కళాశాలలో రిపోర్టు చేయాలని సూచించారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు జయచంద్రనాయుడు



విజయనగరంలో ప్రపంచ ఆరోగ్యదినోత్సవ ర్యాలీ చేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముర్రు జయచంద్రనాయుడు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో కోటకూడలి నుంచి గంటస్తంభం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని జీవన శైలిలో వచ్చిన మార్పులవల్ల బీపీ, సుగర్, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు ప్రతిఒక్కరూ ప్రయత్నించాలన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం, మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. జంక్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండి కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు వంటివి తినాలన్నారు. మానసిక ప్రశాంతత అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసిసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి, డాక్టర్ తిరుమలప్రసాద్, డాక్టర్ మహేంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన



జంఝావతి కాలువ వద్ద నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేస్తున్న సిబ్బంది

కొమరాడ: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అకాల వర్షాలతో జొన్న, నువ్వు, అరటి పంటలకు నష్టం వాటిల్లిందంగా రైతులు గగ్గోలు పెడుతున్నారు.

సంక్షేమ సంతకం



విజయనగరం ఒకటవ డివిజన్ కొత్తపేటలో సంక్షేమ పాలనపై అభిప్రాయం సేకరిస్తున్న డిప్యూటీ స్పీకర్

విజయనగరం కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్‌లో ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ పాలనపై ఆనందంగా ఉంటే మా భవిష్యత్ జగనన్నే అన్న స్టిక్కర్లను ఇంటికి పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపువిజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ రేవతీ దేవి, పార్టీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మా నమ్మకం జగన్



ప్రజాభిప్రాయసేకరణలో బొబ్బిలి ఎమ్మెల్యే

బొబ్బిలిలోని 5,6 వార్డుల సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు నిర్వహించారు. ముందుగా లోకబంధు రెసిడెన్సీలో వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనతీరుపై అభిప్రాయాలు సేకరించారు. వారి అనుమతితో ఇళ్లకు, సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వారి సెల్‌ఫోన్ల నుంచి మిస్డ్‌కాల్ ఇచ్చారు. అనంతరం ఆయా సెల్‌ఫోన్లకు వచ్చిన సీఎం సందేశం, ఇతర సమాచారాలను లబ్ధిదారులకు వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు, బుడా చైర్మన్ ఇంటి పార్వతీగోపాలరావు, రాష్ట్ర ఆర్థిక మండలి మాజీ సభ్యుడు తూముల భాస్కరరావు, ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జిలు రేజేటి ఈశ్వరరావు(విసు), తమ్మిరెడ్డి దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ స్టిక్కర్లు



కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెంలో ఇంటింటికీ జగనన్న స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామంలో జగనన్నే మా భవిషత్ - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ప్రతీ ఇంటి గోడపైన జగనన్న స్టిక్కర్లను అతికించారు. వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పాలనకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, పార్టీ నాయకులు బొడ్డు అప్పారావు, కొరుబిల్లి స్వామినాయుడు, డి.అప్పన్న, ఏడువాక నారాయణ పాల్గొన్నారు.

రాజాంలో..



అరసాడలో ఓ ఇంటి వద్ద మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం పట్టణంలోని బుచ్చింపేట, డోలపేట గ్రామాలుతో పాటు వంగర మండలంలో అరసాడలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులుతో పాటు ఆయా ప్రాంతాల వైఎస్సార్‌సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగేళ్లుగా అందుతున్న సంక్షేమ పథకాల తీరును తెలుసుకున్నారు. పాలనపై ప్రజల అభిప్రాయాలు సేకరించారు. రాజాం మండలంలో గడిముడిదాంలో ఎంపీపీ లావేటి సులోచన, సంతకవిటి మండలం వాసుదేవపట్నంలో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు, రేగిడి మండలం చిన్నశిర్లాం గ్రామంలో ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్‌మోహన్‌రావులు పార్టీ శ్రేణులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు.

సంక్షేమ పాలనకు ప్రజామద్దతు

విజయనగరం: దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ జరగని వినూత్న కార్యక్రమం 'జగనన్నే మా భవిష్యత్' అని డిప్యూటీస్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. చేసిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తూ తాము ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటున్నామన్నారు. విజయనగరం నియోజకవర్గ పరిధి ఒకటవ డివిజన్‌లో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది వైఎస్సార్‌సీపీ సైనికులు.. దాదాపు కోటి 60 లక్షల కుటుంబాలను కలుస్తారని తెలిపారు. శాసనసభ్యుల నుంచి మేయర్లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, సర్పంచులు, పార్టీ స్థానిక అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల వరకూ ఇందులో భాగస్వామ్యం అవుతారని వివరించారు. వీరంతా జగన్ కుటుంబమని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనను ప్రజలకు తెలియజేస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరిస్తామని తెలిపారు. సుమారు 11 నెలలుగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, సంక్షేమ పథకాల లబ్ధిని ఆరా తీస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న సమస్యలను గుర్తించి అప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నామన్నారు. ప్రస్తుతం చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం.. ప్రజలకు తామంతా మరింత చేరువ కావడానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను చెబుతూ ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ప్రజలంతా ఎప్పుడూ మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారని తెలిపారు. సంక్షేమ పాలనపై అభిప్రాయాలు సేకరించడంతో పాటు వారి ఆమోదం మేరకు ఇంటి గోడకు స్టిక్కరు అతికిస్తామని చెప్పారు. జగన్ పరిపాలనపై సుముఖత తెలిపిన వారు సెల్: 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్నకే ఓటు



సంక్షేమ పాలనపై అంబటి చిన్నమ్మ కుటుంబ అభిప్రాయాన్ని సేకరిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గజపతినగరం మండలం పురిటి పెంటలోని మామిడిబందకాలనీతో పాటు గజపతినగరంలోని బూర్లివీధిలో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. కొందరు లబ్ధిదారులు జగనన్నే మా భవిష్యత్ అని, ఆయనవల్లే మా జీవితాలకు కొత్తవెలుగు వచ్చిందని చెప్పారు. ఆయనకే మా ఓటు అంటూ ప్రకటించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ గార తాడు, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నసేవలో మన నేతలు



తిరుమల వెంకన్న సన్నిధిలో జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

విజయనగరం: తిరుపతి వేంకటేశ్వర స్వామివారిని విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. నవ వధూవరులైన సిరిసహస్ర, ప్రదీప్‌బాబుల చేత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. మజ్జి శ్రీనివాసరావు పుష్పాంజలి, బడ్డుకొండ అప్పలనాయుడు, పద్మావతి దంపతులు స్వామి వారికి మొక్కుబడులు చెల్లించారు.

స్వామివారిని దర్శించుకున్న వారిలో మజ్జి శ్రీసాయిమోహిత్, బడ్డుకొండ మణిదీప్, స్నేహలతో పాటు కుటుంబ సభ్యులు పలువురు ఉన్నారు. కాణిపాకం వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

నేటి నుంచి మంత్రి బొత్స జిల్లా పర్యటన

విజయనగరం అర్బన్: విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారమే జిల్లాకు చేరుకున్న ఆయన మరుచటి రోజు ఉదయం 10 గంటలకు ఎస్.కోటలో జరగనున్న వైఎస్సార్ ఆసరా ఉత్సవాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు మెరకముడిదాంలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో పాల్గొంటారు. 9వ తేదీ ఉదయం 10 గంటలకు గరివిడి మండలం తొండ్రంగిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడ జరిగే సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4 గంటలకు గుర్ల మండలం పల్లిగండ్రెడులో గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించి, అనంతరం సభలో పాల్గొంటారు. అదేరోజు రాత్రి విశాఖ మీదుగా విజయవాడ బయలుదేరి వెళ్తారు.



విజయనగరం కంటోన్మెంట్ రోడ్డులో శిలువలతో ఊరేగింపుగా వెళ్తున్న క్రైస్తవులు

విజయనగరం జిల్లా కేంద్రంలో గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏసు శాంతి సందేశాలను వినిపించారు. శిలువ రూపంలో ఉన్న ఏసును ఊరేగింపు చేశారు. ఏసు ఆరాధన గీతాలను స్తుతించారు. కరుణామయుడి పరమత సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.

– సాక్షిఫొటోగ్రాఫర్, విజయనగరం

డీసీఎంఎస్ లావాదేవీలు పెంచాం..

- డీసీఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన



మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన

బొబ్బిలి: విజయనగరం ఉమ్మడి జిల్లాలో డీసీఎంఎస్ వ్యాపార లావాదేవీలను రూ.19 కోట్ల నుంచి రూ.21 కోట్లకు పెంచగలిగామని ఆ సంస్థ చైర్‌పర్సన్ అవనాపు భావన తెలిపారు. డీసీఎంఎస్ డైరక్టర్లతో కలిసి ఇక్కడి వాణిజ్య సముదాయాలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, డీసీఎంఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ సిబ్బందికి డాక్టర్ వైఎస్సార్ పోషణ ప్లస్ పౌష్టికాహార కిట్లు, ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులను రాయితీపై అందజేసినట్లు చెప్పారు. అలాగే విజయనగరం, విశాఖ జిల్లాల్లో స్మార్ట్ క్లాస్ కిట్లను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. 600 మంది మహిళలకు జాబ్ ఓరియంటెడ్ క్లాస్‌లను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన అవనాపు విక్రమ్‌ను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మేనేజర్ సాయికుమార్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సైనికా సెలవిక..



కుమారుడి పార్థివదేహానికి వస్త్రాలను సమర్పిస్తున్న తల్లి లక్ష్మి, అంజలిఘటిస్తున్న నేవీ అధికారులు (ఇన్‌సెట్లో) చందక గోవింద్ (ఫైల్)

చీపురుపల్లి రూరల్: గోవింద్ అమర్ రహే... సైనికా సెలవిక అంటూ చీపురుపల్లి ప్రాంత ప్రజలు కన్నీటి నివాళులర్పించారు. విధి నిర్వహణలో మరణించిన ఇండియన్ నేవీ మెరైన్ కమాండో చందక గోవింద్(29) మృతదేహాన్ని చూసి గుండెలవిసేలా రోదించారు. పర్ల గ్రామంలో సైనిక అధికార లాంఛనాల నడుమ శుక్రవారం జరిగిన అంత్యక్రియల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియన్ నేవీ మెరైన కమాండోగా విధులు నిర్వహిస్తూ కోల్‌కతాలో జరిగిన పారాచ్యూట్ శిక్షణలో ప్రమాదవశాత్తు బుధవారం సాయంత్రం గోవింద్ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహం ఉదయం 8 గంటల సమయానికి సైనిక వాహనంలో చీపురుపల్లి-విజయనగరం ప్రధాన రోడ్డులోని పెనుబర్తి కూడలికి చేరుకుంది. అక్కడి నుంచి భౌతికకాయంతో వేలాది సంఖ్యలో యువత జాతీయజెండాలతో గోవింద్ అమర్‌రహే అంటూ వెంటనడిచారు. జాతీయ జెండాలతో గరివిడి, చీపురుపల్లి పట్టణాల ప్రధాన రోడ్డు మీదుగా రెడ్డిపేట, విజయరాంపురం, శివరాం గ్రామాల మీదుగా స్వగ్రామం పర్ల గ్రామానికి చేరుకున్నారు. నేవీ సిబ్బందే మృతదేహాన్ని శ్మశానానికి మోసుకుంటూ తీసుకెళ్లారు.

నాయనా.. విడిచివెళ్లిపోతున్నావా..

నాయనా.. ఇంటికి పెద్దదిక్కుగా ఉంటావనుకుంటే.. మధ్యలోనే మమ్మల్ని విడిచి వెళ్లిపోతున్నావా అంటూ గత మూడు రోజులుగా కొడుకు కడచూపు కోసం ఎదురుచూస్తున్న తల్లి లక్ష్మి రోదనలు అందరి కళ్లల్లో కన్నీరును తెప్పించాయి. సోదరీసోదరుడు గుండెలవిసేలా రోదించారు. గతేడాది తండ్రి మరణించగా ఏడాది గడువులో ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న కుమారుడు వీరమరణం పొందడంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది.



గోవింద్ పార్థివ దేహం వెంట సాగిన యువత

గోవింద్ కుటుంబాన్ని ఆదుకుంటాం..



సైనికుడి భౌతిక కాయానికి సెల్యూట్ చేస్తున్న మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి

విధి నిర్వహణలో వీరమరణం పొందిన గోవింద్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి తెలిపారు. గ్రామంలో శ్మశానవాటిక వద్ద పార్థివదేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. గోవింద్ తల్లి లక్ష్మిని ఓదార్చారు. కుటుంబానికి రావాల్సిన అన్ని సదుపాయాలు వచ్చేలా మంత్రి గారితో మాట్లాడి వచ్చేలా చూస్తామన్నారు. ఆ కుటుంబానికి మంజూరు చేయాల్సిన అన్ని ధ్రువపత్రాలను త్వరితగతిన అందేలా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. నేవీ ఐఎన్ఎస్ కర్ణ విభాగం కెప్టెన్ చేతన్ ఆర్.ఉపాధ్యాయతో మాట్లాడి కుటుంబానికి రావాల్సిన అన్ని ప్రయోజనాలను వర్తింపజేయాలని కోరారు. అంతిమ వీడ్కోలులో వైఎస్సార్ సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, బెల్లాన వంశీకృష్ణ, దన్నాన జనార్దన్, ఇప్పిలి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైద్యరంగానికి పెద్దపీట

● ఎమ్మెల్యే జోగులు



104 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

వంగర: రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండల పరిధిలోని అరసాడ పీహెచ్‌సీకి మంజూరైన 104 వాహనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీహెచ్‌సీల ద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైస్ ఎంపీపీ పున్నాన సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, సర్పంచ్ లచ్చుభుక్త సత్యనారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో ప్రయోజనం



సేంద్రియ ఎరువులతో కలిగే ప్రయోజనాలను వివరిస్తున్న విద్యార్థులు

రాజాం సిటీ: సేంద్రియ ఎరువులతోనే పంటలకు ఎంతో మేలు జరుగుతుందని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. మండల పరిధిలోని పొగిరి గ్రామంలో సేంద్రియ ఎరువులు ప్రదర్శిస్తూ వాటివలన కలిగే ప్రయోజనాలను శుక్రవారం రైతులకు వివరించారు. వర్మీకంపోస్టు, జీవామృతం, పంచగవ్య, తదితర సేంద్రియ ఎరువులు సొంతంగా తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు సీహెచ్‌ఎస్‌జే ప్రసన్న, కె.సాహితీ, కె.స్నేహిత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భోగాపురంలో ప్రబలిన డెంగీ



చిన్నవీధిలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

భోగాపురం: మండల కేంద్రంలోని చిన్నవీధికి చెందిన ముద్దు భానుప్రకాష్ (11) డెంగీ బారిన పడ్డాడు. బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చిన్నారికి గత నెల 30వ తేదీన జ్వరం వచ్చింది. దీంతో తల్లిదండ్రులు బాలుడిని సుందరపేటలో ఉన్న సీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. వైద్యులు బాలుడిని పరీక్షించి, మెరుగైన వైద్యం కోసం విజయనగరం ఘోషా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి బాలుడికి డెంగీ సోకినట్లు నిర్ధారించారు. దీంతో పోలిపల్లి పీహెచ్‌సీ సిబ్బంది మండల కేంద్రంలోని చిన్నవీధికి చేరుకుని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయడంతో పాటు బ్లీచింగ్ పిచికారీ చేశారు.

వృద్ధుడి ఆత్మహత్య



దేముడు మృతదేహం

జామి: పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. జామి గ్రామానికి చెందిన వాక దేముడు(68) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పక్షవాతం తదితర అనారోగ్య సమస్యలతో జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం ఉదయం కల్లాంలో పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులకు విషయం తెలియడంతో 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కోడలు శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏఎస్‌ఐ నరసింగరావు కేసు నమోదు చేశారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 420.00
విజయనగరం	రూ. 424.00
శ్రీకాకుళం	రూ. 424.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	56,150-00
బంగారం(22సి. 10గ్రా.)	51,800-00
వెండి (కిలో)	71,200-00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹100	₹170	₹ 180

సాగు సంబరం

రబీలో మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మొక్కజొన్న పంట దిగుబడులు కూడా ఆశాజనకంగా వస్తున్నాయి. మార్కెట్‌లో ధర కూడా పలకడంతో రైతులు సంబరపడుతున్నారు.

- జిల్లాలో 24 వేల హెక్టార్లలో మొక్కజొన్న సాగు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో మొక్కజొన్న సాగుపై రైతుల్లో ఆసక్తి
- పెట్టుబడి తక్కువ.. రాబడి ఎక్కువ కావడంతో మొగ్గు
- ఈ ఏడాది సుమారు ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు దిగుబడి
- ఆశించిన ధర లభిస్తుండడంతో రైతుల్లో ఆనందం



కొట్టక్కిలో మొక్కజొన్న ఆడిస్తున్న రైతులు



కొండకెంగువలో మొక్కజొన్న గింజలు ఆరబెడుతున్న రైతులు



కోటశిర్లాంలో లారీకి లోడు చేస్తున్న రైతులు

రామభద్రపురం: ఈ ఏడాది మొక్కొజొన్న పంట రైతులకు సిరులు కురిపిస్తోంది. మెట్ట ప్రాంతాలకే పరిమితమైన మొక్కజొన్న పల్లపు భూముల్లో సాగు చేస్తున్నారు. ఏ పంటలు వేసినా అంతంత మాత్రమే దిగుబడి. దీనికి తోడు పెట్టుబడి భారంగా మారింది. గడిచిన మూడున్నరేళ్లుగా విస్తారంగా వర్షాలు కురవడంతో భూ గర్భజలాలు సమృద్ధిగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా రైతులు మొక్కజొన్న సాగును ఎంచుకున్నారు. ప్రభుత్వం పెట్టుబడి సాయంతో పాటు వ్యవసాయాధికారుల సూచనలతో మొక్కజొన్న సాగులో అధిక దిగుబడి సాధిస్తున్నారు. ఈ ఏడాది అనుకూల వాతావరణం, ప్రభుత్వ సహకారంతో జిల్లాలో సుమారు 24 వేల హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేపట్టారు. దిగుబడులు, ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు 25 క్వింటాళ్ల పంట దిగుబడి వస్తుందని, క్వింటా రూ.2 వేల నుంచి రూ.2100 వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఎకరాకు రూ.20 వేలు వరకు పెట్టుబడి అవుతుందని, పెట్టుబడి పోగా ఎకరాకు సుమారు రూ.30 వేలు ఆదాయం పొందుతున్నామని రైతులు సంబర పడుతున్నారు.

ఆశాజనకంగా మార్కెట్ ధర



గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొక్కజొన్న సాగు దిగుబడులతో పాటు ధర ఆశాజనకంగా ఉంది. ఎకరాకు సరాసరి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ప్రభుత్వ మద్దతు ధరతో పాటు మార్కెట్ ధర కూడా బాగుంది. వ్యాపారులు గ్రామాలకు వచ్చి క్వింటా రూ.2100 వరకు కొనుగోలు చేస్తున్నారు. ధర ఇలా ఉంటే రైతులకు లాభమే..

– బెవర అప్పలస్వామి, రైతు, కోటశిర్లాం

సాగుకు ప్రభుత్వం అండ



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పంటల సాగు చేస్తున్న రైతులకు అండగా ఉంటుంది. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో పాటు ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా ఎరువులు కొరత లేకుండా సరఫరా చేయడంతో మొక్కజొన్న సాగులో రైతులు మంచి దిగుబడులు సాధించారు. నేను ఎకరన్న విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేశాను. సుమారు రూ.25 వేలు పెట్టుబడి పెట్టాను. రూ.50 వేలు పైబడి ఆదాయం వచ్చింది.

– చప్ప ఆదిలక్ష్మి, రైతు, గొల్లలపేట

సంక్షేమ పాలనను వివరిస్తూ ప్రజాశీస్సులు కోరతాం



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

- జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సైనికుల్లా పనిచేద్దాం
- ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

సాలూరు: ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనను వివరించి ప్రజాశీస్సులు కోరి వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అంతా సైనికుల్లా పని చేద్దామని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. పట్టణంలోని తన గృహంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరి నినాదం జగనన్నే మా భవిష్యత్ అని అన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సుమారు ఏడు లక్షల మంది గృహ సారథులు, సమన్వయకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై జగనన్నకు మద్దతు కోరతారని వివరించారు. ప్రతి గడపలో జగనన్న సంక్షేమ పాలనను వివరిస్తూ దానిపై వారి అభిప్రాయాన్ని తెలుసుకుంటారన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమలు తీరుపై ఐదు ప్రశ్నలను అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడంతో పాటు ప్రజల సూచనలు, సలహాలను స్వీకరిస్తారన్నారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను ప్రజలు గుర్తించాలని కోరామన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ 2024లో ముఖ్యమంత్రిని చేయాలని కోరతామని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జర్జాపు ఈశ్వరరావు, పట్టణ కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతోనే లక్ష్య సాధన

- పారా బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి బంగారు పతక విజేత సన్మాన సభలో వక్తలు



పారా బ్యాడ్మింటన్ బంగారు పతక విజేతకు సత్కారం

రాజాం సిటీ: ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసం, పట్టుదలతోనే లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చునని జీఎంఆర్ ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్, ఆర్‌జేడీ పీవీ కృష్ణాజీ అన్నారు. ఇందుకు ఉదాహరణే ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన 5వ జాతీయ స్థాయి పారా బ్యాడ్మింటన్‌లో బంగారు పతకాన్ని గెలుపొందిన పడాల రూపాదేవి అని కొనియాడారు. శుక్రవారం స్థానిక ఓ ప్రైవేటు స్కూల్ ఆవరణలో రూపాదేవికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు అంగవైకల్యం ఏర్పడినప్పటికీ ఎక్కడా తన ఆత్మవిశ్వాసం కోల్పోకుండా లక్ష్య సాధనకు అడుగులు వేస్తుందన్నారు. జీవితంలో మరెన్నో విజయాలు సొంతం చేసుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడుతూ తను ఈ స్థితిలో ఉన్నప్పటికి ఎప్పుడు కుంగిపోలేదని అన్నారు. తల్లి యశోదతో పాటు రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎస్‌ఎల్‌టీఎస్ అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు నన్నెంతగానో ప్రోత్సహించారని గుర్తు చేశారు. లక్ష్య సాధనలో ఎన్నో ఆటుపోట్లు ఎదురౌతాయని వాటిని అధిగమించినప్పుడే విజయాలు సొంతమౌతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, రెడ్‌క్రాస్ సభ్యులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, బీవీ అచ్యుత్‌కుమార్, వై.భారతి, పి.గోపాలరావు, సూర్యారావు, మోటివేషనల్ స్పీకర్ బి.శివకృష్ణ, రెయ్యి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలకు 23 జట్లు



పోటీలు ప్రారంభిస్తున్న ఎస్‌ఐ తదితరులు

సంతకవిటి : మండలంలో జావాం గ్రామం వద్ద పగడాలమ్మ ఆలయ జాతర సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర వాలీబాల్ టోర్నీకి 23 జట్లు వచ్చాయి. సంతకవిటి ఎస్‌ఐ ఆర్.జనార్దనరావు శుక్రవారం పోటీలు ప్రారంభించి, క్రీడాకారులతో మాట్లాడారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని సూచించారు. జాతరలో ఇటువంటి క్రీడలు నిర్వహించడం మంచి వాతావరణానికి అవకాశం ఇస్తుందని వెల్లడించారు. ఇదిలా ఉండగా తొలిరోజు హోరాహోరీగా తలపడ్డాయి. కార్యక్రమంలో జావాం పంచాయతీ సర్పంచ్ బోనెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

వంగర: మండల పరిధి పాతమరువాడ బస్సు షెల్టర్ వద్ద అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ బుడుమూరు లోకేశ్వరరావు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం చిలకలపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి అప్పలనాయుడు 108 మద్యం బాటిళ్లను తీసుకువెళ్తుండగా పట్టుకున్నామని ఎస్‌ఐ వెల్లడించారు. కేసు నమోదు చేసి వ్యక్తిని అరెస్టు చేశామని తెలిపారు.

వ్యక్తిగత ఆరోగ్య డేటా కీలకం



శాస్త్రవేత్తలను సత్కరిస్తున్న నిర్వాహకులు

- అంతర్జాతీయ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ తివార్
- సీతంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విజయనగరం అర్బన్: ఆరోగ్య సంరక్షణ నిర్వహణను మెరుగుపరచడానికి వ్యక్తిగత ఆరోగ్య డేటాబేస్ నిర్వహణ కీలకంగా నిలుస్తోందని అంతర్జాతీయ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌తివార్ అన్నారు. గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలో హెల్త్ ఎకో సిస్టమ్‌ను ప్రోత్సహించడానికి ఇద్దరు శాస్త్రవేత్తలు పని చేస్తున్నారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన హ్యాకథాన్ టెక్నో సదస్సును సందర్శించారు. శాస్త్రవేత్తలను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఆర్‌డీసీ) రీజనల్ మేనేజర్ డాక్టర్ విజయ్‌కుమార్ సాహూ, బ్రెయిన్ ఓ విజన్ సీఈఓ డి.గణేష్ నాగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామమూర్తి, జర్మనీ, యూరోపియన్ యూనియన్ నుంచి వచ్చిన పలువురు శాస్త్రవేత్తలు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కడసారి చూసేందుకు వెళ్తూ...

- వీటీ అగ్రహారం వద్ద ఆటోను ఢీకొన్న లారీ
- నలుగురికి తీవ్ర గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం



రోడ్డుపైకి తుళ్లిపడి తీవ్ర గాయాల పాలైన మహిళ, పక్కన పడి ఉన్న డ్రైవర్ సన్నిబాబు



ఆటోలోనే ఇరుక్కుపోయిన మహిళలు

విజయనగరం క్రైమ్: చనిపోయిన వ్యక్తిని కడసారి చూసేందుకు ఆటోలో విజయనగరం వైపు వస్తున్న వారిని వీటీ అగ్రహారం లారీ కాటా టర్నింగ్ వద్ద లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించి రూరల్ ఎస్‌ఐ బి.గణేష్ శుక్రవారం అందించిన వివరాలు... విశాఖలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గొర్లె పైడిరాజు కసిరెడ్డి ఎల్లమ్మ, కోండ్రు తొడమ్మ, భరత్ రాయ్‌లు బొండపల్లి మండలం ఒంపిల్లి గ్రామానికి ఆటోలో బయలుదేరారు. ఒంపిల్లిలో వారి బంధువు చనిపోవడంతో కడసారి చూసేందుకు శుక్రవారం వేకువజామున ఆటోలో బయలుదేరారు. ఆటోను వీటీ అగ్రహారం వద్ద విజయనగరం నుంచి విశాఖ వైపు వెళ్తున్న లారీ కాటా వైపు టర్నింగ్ తిరిగింది. టర్నింగ్ తిరిగే ప్రక్రియలో అటుగా వస్తున్న ఆటోను గమనించకపోవడంతో ఆటోను బలంగా ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారు చెల్లాచెదురయ్యారు. సమీపంలో ఉన్న స్థానికులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మొయిద ఆదిబాబు క్షతగాత్రులకు సపర్యలు చేశారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ టివి.తిరుపతిరావు, ఎస్‌ఐ బి.గణేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను కేంద్రాస్పత్రికి తరలించారు. ముగ్గురు మహిళలతో పాటూ ఆటో డ్రైవర్ నరవ సన్నిబాబు తీవ్ర గాయాల పాలయ్యారు. భరత్ పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కి వైద్యులు రిఫర్ చేశారు. దీంతో ఆయన్ను విశాఖకి పోలీసుల సహకారంతో తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ గణేష్ తెలిపారు.

పన్ను చెల్లించి, రాయితీ పొందండి

విజయనగరం: నగర ప్రజలందరూ 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి గాను ముందస్తుగా పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని నగరపాలక కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 వరకు ఈ అవకాశం ఉందని పేర్కొన్నారు. పన్ను చెల్లించేందుకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, అలాగే ఆన్‌లైన్ విధానంలో కూడా పన్ను చెల్లించుకోవచ్చన్నారు.

గాలివాన బీభత్సం



సాలూరు: జీగిరాంలో నేల వాలిన మొక్కజొన్న పంట



వంగర: తలగాంలో ఇంటిపై కూలిన విద్యుత్ స్తంభం



వంగర: తలగాం ఎస్సీ కాలనీ వీధిలో కూలిన చెట్టు



వంగర: మద్దివలసలో నేలకొరిగిన విద్యుత్ స్తంభం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

వంగర: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అర్ధరాత్రి గాలివానతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షం పడింది. గాలుల బీభత్సానికి మద్దివలస, తలగాం, వీవీఆర్‌పేట గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో ఎం.సీతారాంపురం ఫీడర్‌లోని పలు గ్రామాలకు ఒక్క రోజు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాన్స్‌కో ఏఈ కోనూరు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ లైన్లు మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరించారు. గాలుల బీభత్సానికి పలు గ్రామాల్లో నువ్వు పంట నేలకొరిగింది. మామిడి, జీడి పంటలకు నష్టం కలిగింది.

నేలకొరిగిన పంటలు

సాలూరు: మండలంలోని గురువారం రాత్రి కురిసిన ఈదురుగాలతో కూడిన వర్షానికి పంటలు నేలకొరిగాయి. ముఖ్యంగా జీగిరాం, మామిడిపల్లి, కొట్టుపరువు తదితర ప్రాంతాల్లో మొక్కజొన్న, పామాయిల్, అరటి పంటలు నేల వాలగా, జీడి, మామిడి కాయలు నేలరాలాయి. దీనితో రైతులు లబోదిబోమంటున్నారు.